ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 27.04.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బీఆర్ఎస్ పార్టీకి రాజకీయంగా భవిష్యత్తు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు.

2. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉందని ఆ పార్టీ 26వ స్థాపన దినోత్సవ కార్యక్రమం లో పార్టీ అధినేత చంద్రశేఖరరావు అన్నారు.

3. హైస్పీడ్ రైల్వే కారిడార్ల అభివృద్ధి పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈరోజు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

4. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంత్రి అజారుద్దీన్, కోదండరాంతో ఈరోజు ఎంఎల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారు.

**KALESWARAM:**

బీఆర్ఎస్ పార్టీకి రాజకీయంగా భవిష్యత్తు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ... రాజకీయ వాతావరణం ఇప్పుడు కాంగ్రెస్ కూటమి, బీఆర్ఎస్, బీజేపీ కూటమి మధ్య యుద్ధం దిశగా సాగుతోందని తెలిపారు. కాళేశ్వరం విచారణను ప్రస్తావిస్తూ... న్యాయస్థానం తీర్పు బీఆర్ఎస్ నాయకత్వానికి సానుకూలమేమి కాదని అంటూ, తక్షణం సిబిఐ దర్యాప్తు చేపట్టాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. ఫోన్

ట్యాపింగ్, భూ ఆక్రమణల కేసులను గురించి మాట్లాడుతూ... తమ ప్రభుత్వం జవాబుదారీగా వ్యవహరిస్తోందని అన్నారు.

DESK

**CM:**

శాసనసభ ప్రాంగణ అభివృద్ధి అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద కుమార్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. పార్లమెంట్ తరహాలో శాసనసభ ప్రాంగణాన్ని ప్రపంచస్థాయి సముదాయంగా అభివృద్ధి చేయాలని సూచించారు. శాసనసభ గౌరవాన్ని పెంచే విధంగా సభ్యుల సౌకర్యాలు, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. పబ్లిక్ గార్డెన్ లో నడక మార్గాలు, క్రీడా వసతులు, మెంబర్స్ క్లబ్ ఏర్పాటు చేయాలని కూడా ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చే సమావేశం నాటికి సెంట్రల్ హాల్ ను పూర్తి చేయాలని, వారసత్వ నిర్మాణానికి విఘాతం కలగకుండా చూడాలని ఆదేశించారు.

**DESK**

**MAHESH:**

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ తో కలిసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, సమన్వయకర్తలతో ఈరోజు గాంధీభవన్లో సమావేశమయ్యారు. ఓటర్ల జాబితా అవకతవకలకు పాల్పడేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపిస్తూ దీన్ని ఎదురుకొనేందుకు బూత్ స్థాయి ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలన్న లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని పార్టీ కార్యకర్తలను కోరారు.

**DESK**

**BRS:**

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖరరావు అధ్యక్షతన పార్టీ రజతోత్సవ సంబరాల ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖరరావు పార్టీ పునర్నిర్మాణంపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర స్థాయి కమిటీ మినహా, పార్టీలోని అన్ని విభాగాల కమిటీలను

తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే అన్ని స్థాయిలలో కొత్త కమిటీలను నియమించాలని, వారికి ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలని ఆదేశిస్తూ.. ఈ బాధ్యతలను పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావుకు అప్పగించారు. అనంతరం రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చంద్రశేఖరరావు ఆగ్రహం వ్యక్తం చేస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

**పిటిసి, హైదరాబాద్**

**KOMATIREDDY:**

హైస్పీడ్ రైల్వే కారిడార్ల అభివృద్ధికి సంబంధించి రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈరోజు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆర్ అండ్ బీ అధికారులు, హైస్పీడ్ కారిడార్ సంస్థ, రైల్వే శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రధానంగా హైదరాబాద్-పూణే-ముంబై, భారత్ ఫ్యూచర్ సిటీ-చెన్నై, భారత్ ఫ్యూచర్ సిటీ-బెంగళూరు మార్గాల్లో హైస్పీడ్ రైళ్ల అంశం ప్రధానంగా చర్చించారు. డిపిఆర్ ఖరారైన హైదరాబాద్-ముంబై కారిడార్ పై అధికారులు దృశ్య సహిత ప్రదర్శన ఇచ్చారు.

**DESK**

**OATH:**

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంత్రి అజారుద్దీన్, కోదండరాంతో ఈరోజు ఎంఎల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు, ఎంఎల్సీ లు, ఎంఎల్ ఏ లు హాజరయ్యారు.

**DESK/MSM**

**పొంగులేటి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మరింత వేగవంతంగా, పారదర్శకంగా అమలు చేయడానికి అధికార వికేంద్రీకరణ చేసి జిల్లా కలెక్టర్లకు మరిన్ని బాధ్యతలు అప్పగిస్తున్నట్లు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై జిల్లా అధికారులతో ప్రతి వారం సమీక్షించాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుని, ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా చూడటానికి ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు వెల్లడించారు.

ప్రెస్ నోట్

**గరిమ అగర్వాల్**

పిల్లలు చదువు, ఆటల్లోనూ రాణించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. తంగళ్లపల్లి మండలం, మండేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో వివిధ శాఖల ఆధ్వర్యంలో బాలల భద్రత, మాదక ద్రవ్య రహిత తెలంగాణ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పిల్లల భద్రత, అభివృద్ధి బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లదని పేర్కొన్నారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**WEATHER:**

ఆదిలాబాద్, కొమురమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ఈ మేరకు యెల్లో అలర్ట్ జారీ చేశారు. కాగా, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

**DESK**

**JUPALLY:**

కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్ద కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తెలిపారు. పంటను తరలించేందుకు లారీల కొరత లేకుండా చూడాలని మార్క్ ఫెడ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. కొనుగోలు కేంద్రాలకు పంటను

తీసుకువచ్చిన వెంటనే తూకం వేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు.

**PTC, NKL**

**NALGONDA:**

చిన్న పిల్లలను అక్రమంగా దత్తత తీసుకోవడం చట్టరీత్యా నేరమని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చట్టబద్ధమైన దత్తతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి బాలల భద్రత, దత్తతకు సంబంధించిన నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**PTC, NLG**

**MEDAK:**

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. హవేలీ ఘన్పూర్ లో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరగాలని ఇప్పటి వరకు 880 మంది రైతుల నుండి 4 వేల 270 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.

**PTC, MDK**

**PROGRAM:**

రాజన్న సిరిసిల్ల జిల్లా, మారుపాక గ్రామంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సేంద్రియ వ్యవసాయం, నీటి సంరక్షణ పద్ధతులు, పంట మార్పిడిపైన అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తల సలహాలను పాటిస్తూ భూసారాన్ని పెంచుకోవాలని, యూరియ వాడకాన్ని తగ్గించాలని రైతలకు సూచించారు.

**PTC, RS**

**WARANGAL:**

పిల్లల భద్రత, మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం సమష్టి బాధ్యత అని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వారం రోజుల అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగిస్తూ... యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.

**PTC, WGL**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 27TH APRIL, 2026**
**MSV:HR (Released at 15:52) PAGE NO: 01**

**KAMAREDDY:** Kamareddy Additional Collector Madhumohan inaugurated an Adoption Help Desk at the Collectorate as part of the 99-day Praja Palana progress plan. He emphasized that the center aims to strengthen child welfare services and ensure transparency in the adoption process. This facility will provide essential guidance on legal regulations, documentation, and counseling for prospective parents and families. District Welfare Officer Pramila and Child Protection Officer Sravanthi were among the officials present at the event. PTC/KMR 7

**OATH:** Legislative Council Chairman Gutha Sukender Reddy administered the oath of office to Minister Azharuddin and Kodandaram as MLCs. Chief Minister Revanth Reddy attended the ceremony alongside Deputy Chairman Banda Prakash Mudiraj and PCC President Mahesh Goud. The event also saw the presence of Ministers Sridhar Babu and Vivek, MP Vem Narendra Reddy, government whips, and several other legislators who gathered to witness the formal swearing-in of the new members. After taking the oath as MLC, Minister Azharuddin expressed his gratitude to the Congress leadership and the Chief Minister for their support. He emphasized the government's commitment to minority welfare and dismissed claims that his appointment was purely for electoral gains, asserting his dedication to serving the community. DESK/MSM 11

**JUPALLY:** Tourism and Excise Minister Jupally Krishna Rao inaugurated a maize procurement center in Peddakothapalli, Nagarkurnool district, reaffirming the government's commitment to farmer welfare. Addressing concerns regarding transportation, the Minister immediately instructed Markfed officials via telephone to resolve the shortage of trucks and ensure prompt grain movement. He directed authorities to weigh crops immediately upon arrival and eliminate delays for farmers. Encouraging cultivators to adhere to quality and moisture standards, the Minister emphasized that these centers provide fair support prices

while protecting farmers from middlemen. He urged the local farming community to fully utilize these state-organized facilities. PTC/NKL 10



**MEDAK:** Medak Collector Pratima Singh directed officials to expedite grain procurement and ensure a smooth experience for farmers during her surprise visit to the Haveli Ghanpur procurement center. She reviewed stock details and emphasized using the three-stage token system to prevent delays. So far, over 4,270 metric tons have been purchased from 880 farmers. The Collector also instructed the provision of essential amenities like drinking water and shade at centers due to the rising summer heat. PTC/MDK 7

**CM:** Chief Minister Revanth Reddy, along with Council Chairman Gutha Sukender Reddy and Assembly Speaker Prasad Kumar, conducted a review meeting to discuss the development of the Assembly premises. The Chief Minister directed officials to transform the complex into a world-class facility modeled after the Parliament, emphasizing enhanced dignity, security, and privacy for members. Key plans include establishing a members' club at Public Garden, creating walking tracks, and developing sports facilities. He further instructed that the Central Hall be ready by the next session while ensuring heritage structures remain preserved and the entire vicinity remains highly secure. DESK 9

**KOMATIREDDY:** Roads and Buildings Minister Komatireddy Venkat Reddy chaired a high-level review meeting at the Secretariat to discuss the development of high-speed railway corridors. Key officials from the R&B department, NHSRCL, and railway authorities participated in the session. The discussions focused on the Hyderabad-Pune-Mumbai, Bharat Future City-Chennai, and Bharat Future City-Bengaluru routes. Officials delivered a detailed powerpoint presentation on the Hyderabad-Mumbai corridor, for which the Detailed Project Report is already finalized. The Minister evaluated the progress alongside experts from HMDA, MAUD, and HMRL to ensure effective coordination for these transformative infrastructure projects. DESK 10

**NAIDU:** Andhra Pradesh Chief Minister Chandrababu Naidu held a teleconference with Minister Nadendla Manohar and top officials to address the state's fuel

shortage. He ordered continuous coordination between oil companies and district authorities to restore normalcy at the earliest. The Chief Minister warned of strict action against black marketing and mandated progress reports every three hours until the artificial scarcity is resolved. DESK 6



**MAHESH:** TPCC President Mahesh Kumar Goud, alongside AICC In-charge Meenakshi Natarajan, chaired a meeting with DCCs and coordinators at Gandhi Bhavan. He emphasized the strategic appointment of Booth Level Agents to counter alleged BJP conspiracies regarding voter list manipulation. Highlighting the goal of making Rahul Gandhi the Prime Minister, he urged leaders to strengthen the party at the grassroots level and dedicate 80% of their time to party building. He promised that corporation posts would be filled soon and encouraged members to replicate the 2023 success while focusing on welfare-driven governance and securing maximum seats in future elections. DESK 9

**BAL PURASKAR:** The Government of India is inviting nominations for the Pradhan Mantri Rashtriya Bal Puraskar 2026 to honor exceptional children in various fields. Eligible Indian citizens aged 5 to 18 can apply or be recommended through the National Awards Portal by July 31, 2026. This prestigious award recognizes outstanding achievements in bravery, science, arts, sports, and social service.NSD 5

**NALGONDA:** Nalgonda Collector B. Chandrasekhar inaugurated a special adoption help desk at the Collectorate, emphasizing that illegal adoption is a punishable crime. As part of the 99-day Praja Palana initiative, he launched a week-long awareness campaign on child safety and legal adoption procedures. He directed officials to set up help desks in public hubs and conduct village-level awareness programs to ensure transparency and prevent illegal practices across the district. PTC/NLG 6

**PREZ:** President Droupadi Murmu arrived in Shimla for a five-day visit to Himachal Pradesh, where she was welcomed by Governor Kavinder Gupta, Chief Minister Sukhvinder Singh Sukhu, and other senior officials. Her itinerary includes attending a gubernatorial banquet and visiting the historic Atal Tunnel to interact with Border Roads Organisation personnel. Additionally, the President will preside over the convocation ceremony at the Krishi Vishvavidyalaya in Palampur and attend a program at ARTRAC. To ensure a smooth visit, the administration has

implemented rigorous security measures, deploying over one thousand personnel across Shimla, Palampur, and Manali. NSD 9



**PROGRAM**: Government Whip and Vemulawada MLA Adi Srinivas inaugurated the "Scientists at Farmer's Doorstep" program in Marupaka, Rajanna Sircilla district. He urged farmers to follow expert advice, prioritize soil testing, and reduce urea usage. Encouraging a shift toward commercial crops like oil palm and pulses, he highlighted that cultivating fine-grain paddy varieties ensures government bonuses, further supporting the state's mission to make farming a profitable profession. PTC/RS 7

**WARANGAL:** Warangal District Collector Dr. Satya Sarada emphasized that ensuring child safety and preventing drug abuse is a collective responsibility. Launching a week-long awareness initiative, she urged youth to stay away from narcotics while advising parents and teachers to maintain constant supervision. During the event, health check-ups were conducted for children in care homes, who also received Aarogyasri cards and sports kits to promote their overall wellbeing. PTC/WGL 6

**CENTENARY:** The centenary celebrations of Andhra University commenced in Visakhapatnam, marking 100 years of the institution. Distinguished guests, including Governor Abdul Nazeer, Chief Minister Chandrababu Naidu, Minister Nara Lokesh, and cricket legend Sachin Tendulkar, attended. Vice President CP Radhakrishnan was warmly welcomed by the dignitaries as festivities began on the historic campus. DESK 6

**BRS:** The BRS party celebrated its 26th Foundation Day at Telangana Bhavan, marking the conclusion of its silver jubilee. During a state executive meeting chaired by Party President KCR and attended by top leadership, the party head provided strategic direction while reviewing their performance as an opposition. KCR criticized the current government for failing to procure grain and failing to protect state interests against derogatory remarks made in Parliament. He questioned the silence of Congress and BJP representatives regarding these insults, asserting that BRS members would have mounted a fierce defense. Reflecting on his commitment to the state, he noted his historical refusal to compromise on the status of Hyderabad during the bifurcation process despite significant pressure. The meeting emphasized the deteriorating condition of

farmers and the necessity for the party to actively address public grievances and strengthen its future political roadmap. DESK 13



**KALESHWARAM:** Chief Minister Revanth Reddy launched a scathing attack on the opposition, describing BRS as a politically defunct entity with no future. During a media interaction CM asserted that the political landscape has shifted toward a battle between the Congress alliance and a BRS-BJP coalition. Addressing the Kaleshwaram probe, the Chief Minister clarified that court rulings do not grant immunity to the BRS leadership and demanded an immediate CBI investigation based on recent reports. He further highlighted ongoing progress in phone tapping and land encroachment cases, emphasizing his government's commitment to accountability while dismissing the secret pacts between BRS and BJP. DESK 10

**WEATHER:** A Yellow alert has been issued. Heat Wave conditions very likely to prevail at isolated pockets in Adilabad, KomuramBheem Asifabad, Nirmal, Nizamabad, Jagtial, Rajanna Sircilla districts of Telangana. Thunderstorm accompanied with Lightning and Gusty winds (30-40 KMPH) Very likely to occur at isolated places in the districts Vikarabad, Sangareddy, Medak, Kamareddy, Mahabubnagar, Nagarkurnool of Telangana. DESK 6

**HEADLINES**

1. CM Revanth Reddy Dismisses BRS as a Defunct Entity.
2. KCR Marks BRS 26th Foundation Day and Reaffirms Commitment to State Development.
3. Minister Komatireddy Chairs a High-Level Review at the Secretariat to Accelerate High-Speed Rail Projects and Enhance Regional Growth.
4. Azharuddin and Kodandaram Take Oath as MLCs; Azharuddin States Focus Will Be on Minority and Public Welfare.

ORDER

KALESHWARAM – MAHESH - BRS – PREZ – BAL PURASKAR –

BREAK

KOMATIREDDY – OATH – WEATHER- JUPALLY – -– NALGONDA – MEDAK – PROGRAM -WARANGAL –- KAMAREDDY - NAIDU – CENTENARY - OTHER ITEMS IF ANY……